# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08

సంచిక : 5

## నేపథ్యం: చీకటిని పోగొట్టి మాకు దర్శన మీయు మయా

కార్తీక పౌర్ణమి

15 నవంబర్ 2024

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగంలో "కష్టాలు అనుగ్రహానికి గుర్తు", "బలహీనతలు గుర్తించి నిర్మూలించుకోవటంలో స్వామి సహాయం ఎలా వుంటుంది" మొదలగు సన్నివేశాలతో అనుక్షణం స్వామి ఎలా మార్గదర్శకత్వం చేస్తున్నారో వివరిస్తున్నారు. |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా |
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః ||
అనేక జన్మ సంప్రాప్త కర్మ బంధ విదాహినే |
జ్ఞానానల ప్రభావేన తస్మై శ్రీ గురవే నమః ||
అచింత్యా వ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే |
సమస్త జగదాధారా మూర్తయే బ్రహ్మణే నమః ||

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 7 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 10 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 12 |
| 6 | అరుణాచల స్మృతులు | 17 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

**ఓం శ్రీ సాయిరాం**

**ఓ గొలగమూడి వాసా - సూర్య దేవుని వలే |**
**చీకటిని పోగొట్టి మాకు - దర్శన మీయుమయా ||**

**ఆది శేషుడే నీ మహిమలను - వర్ణించ లేడయ్యా |**
**ఏ విధంబుగా నీ గుణ గానము - చేయుదుమో దేవా ||**

నేను, నాది అను మనోభావాల వలయంలో, ఇంద్రియ అనుభవాలే సత్యముగా గోచరించే భ్రమలో, ఇష్టాఇష్టాది, రాగద్వేషాది మనోదౌర్భల్యాల వశంలో, ఆలోచనల పరంరల ధాటికి, వర్తమానం పట్ల మరణమే జీవనంగా సాగించడమే "అంధకారమని" అందునుండి "మేలుకొలిపే" సద్గురు సాంగత్యము, సృష్టి - నేను అనే అనుభవంతో సహా, సర్వము సద్గురునిలో భాగమే! అనే ఎరుక, అట్టి "దర్శనమే", తృప్తి-శాంతికి మార్గమైన "ముక్తి" అని క్రిందటి సంచికలోని హారతి పంక్తుల వివరణగా స్మరించుకున్నాము.

అట్టి "సద్గురు దర్శనము" వల్ల మన అజ్ఞానము, దుఃఖము వంటి అంధకారం తొలగడం, సద్గురుని దర్శనము, "సూర్యుడు దర్శనము వలన తొలగిన చీకటి" వలే సహజముగా "అజ్ఞాన అంధకార నాశనము" చేసే అద్భుతంగా ఉంటుంది అని ఈ పై హారతి పాట తెలుపుతోంది.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

“నాకు తెలిసిన మాస్టారు / శ్రీ మాష్టారి భోధామృతం”లో శ్రీ సార్ కు, శ్రీ మాస్టారితో పరిచయం ఉదంతము కానీ, శ్రీ మాస్టారికి శ్రీ సాయినాధుని సన్నిధిలో జరిగిన ప్రధమ అనుభవము వారిని సర్వసందేహాలనుండి విముక్తి చేసి సమాధి స్థితిలో తృప్తి-శాంతి ప్రసాదింప జేసిన సన్నివేశం కానీ ఈ వాక్యాల వివరణగా నిలుస్తాయి. ఎంతో ప్రయత్నం వల్ల కుడా సాధ్యం కాని మనోచాంచల్యము నుండి విముక్తి సద్గురు సింహము యొక్క సాంగత్యంతో సాత్వికమైన మనోలయము, తదుపరి మనోనాశనముగా మారడం శ్రీ మాస్టారు, శ్రీ వివేకానందులు వంటి వారి జీవితంలో చూడవచ్చు.

అట్టి సద్గురుకృప / సద్గురు సూర్యుడు ప్రకటన కావుటకు చేయవలసిన కృషి శ్రీ సార్ నిరంతరాయంగా మూడు సంవత్సరాలు చేసిన కృషి, నిష్టగా కొనసాగించిన ధ్యానాభ్యాసము, దానికి అడ్డువచ్చే అవరోధాలైనా వడ్డీ వ్యాపారము, బర్రెలు, మొదలగు లౌకిక లాభాలను నిష్కర్షగా వదులుకోడంలోనూ తెలుస్తుంది. శ్రీ భరద్వాజ మాస్టారు ఆనందమయి అమ్మ, శ్రీ రాఖాడి బాబా, శ్రీ చీరాలస్వామి మొదలగు మహాత్ముల సాంగత్యం కొరకు పడిన తపన, ఆర్థిక, శారీరిక శ్రమకై ఓర్చడము, కృషి మనకు సద్గురు సూర్యుని సన్నిధి విలువ, అజ్ఞానాంధకారం దూరం చేసుకునే మార్గము తెలుపుతాయి. శ్రీ వివేకానందుడు మొదలగు ఎందరో భక్తులు శ్రీ రామకృష్ణపరమహంస సన్నిధికై, అట్లే దీక్షిత్, తాత్యా, మహల్సాపతి మొదలగు భక్తులు శ్రీ సాయి సన్నిధికై పడిన ఆరాటం వల్ల వారిలో కలిగిన పరిణితి, సద్గురు సాన్నిధ్య ప్రసాదము యొక్క విలువను తెలుపుతుంది.


అట్టి సద్గురు ప్రత్యేక సన్నిధి లభించనప్పుడు, వారి స్మరణ, త్రికరణ శుద్ధితో భగవంతుడు ప్రసాదించిన పనిని నిష్కామంగా నెరవేర్చే ప్రయత్నంతో పాటు,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సద్గురు ఆరతి, గ్రంధ పారాయణ మొ|| సౌలభ్యంతో నిర్ణీత స్మరణ నుండి నిరంతర స్మరణకు చేసే విశేషకృషి వల్లనే అటి సద్గురు సూర్యుడు వారి జీవితంలో మొదట పరోక్షంగానూ తర్వాత ప్రత్యక్షంగానూ ప్రకటమవుతూ వారి “మనో-ఇంద్రియ అనుభవాలను అంధకారం” ను అత్యంత సునాయాసంగా దగ్ధం చేయడం, “సాయి లీలామృతము”, “అవధూత లీల” మొ గ్రంధాలలో గల ఎందరి అనుభవాలలోనో చూస్తాము.

అలా చవిచూచినవారు, వారి కృపను నిరంతరం - అనుక్షణం అనుభవిస్తూ ఉండడమే తప్ప, వర్ణనకు అందనిది అని, వేయితలల ఆదిశేషుడు సైతం వర్ణించలేని మహోన్నతమైన, ఆనందదాయకమైనదని శ్రీ సార్ కు శ్రీ స్వామి తో గల స్వీయ అనుభవాల మాలిక “గురుస్తుతి”, శ్రీ భరద్వాజ మాస్టారి “నేను దర్శించిన మహాత్ములు” అను పుస్తక -అనుభవ మాలికలు విశదపరుస్తాయి. సద్గురు మహిమ చవి చూడడమే, అట్టి జీవన విధానమే, మనను సద్గురు సూర్యుని దర్శనం కొరకై నిరంతరం తపించేలా, సద్గురు సాంగత్యంలో నిలిచేలా మరింత ప్రేరణ నిస్తుంది అని మనకు మార్గదర్శనం చేస్తాయి.


మన కోరికలు, కష్టాలు సద్గురునికి విన్నవించుకొని వారి కృప వల్ల బయటపడటం ఎంతో తృప్తి-శాంతి, స్థిరమైన లౌకిక జీవితాన్ని ప్రసాదించే వైతే, సద్గురు సన్నిధికై ఈ పరితాపము, కృషి, కోరకనే మనకు అన్ని ప్రసాదించే కల్పతరువుగా భాసిస్తాయి. మన ప్రయత్నముతో మార్చుకోలేని సంస్కారాలను సైతం సద్గురు సాంగత్యంతో ఎలా సులభంగా వదిలి పోతాయో “అవధూత లీల” లోని “పతిత పావనుడు” అను అధ్యాయములో “సద్గురు సాంప్రదాయము” అను శ్రీ సాయిలీలామృతంలోని అధ్యాయములోనూ చూడవచ్చు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అట్టి పరిణితితో ప్రతి అనుభవము, సద్గురు అనుగ్రహించేదే అనే గుర్తు వైపు అడుగిడుతూ అట్టి సద్గురు సమ్మతితోనే మనను పరివేష్టించి ఉన్న అన్ని సన్నివేశాలు జరుగుతున్నాయనే జాగురూకతతో, మనతో సహా మనచుట్టూ ఇన్ని రూపాలలో సద్గురుడే తారసిల్లుతున్నాడు అన్న ఎరుకతో కలిగే ఆనందము తృప్తి రూపమైన సద్గురు కృపను అనుభవిస్తూ, కీర్తిస్తుండే శరణాగత జీవనం వైపు నిరంతరము మనను నడిపించమని ప్రార్థిద్దాము.

## భక్తుల అనుభవాలు

### ఓం నారాయణ - ఆదినారాయణ

నా పేరు మహేష్. మాది అనంతపురం. 2003 వ సంవత్సరంలో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి వారి ప్రథమ దర్శన భాగ్యం కలిగింది. తర్వాత 2004లో మేము కొంతమంది సైకిల్ యాత్ర అనంతపురం నుండి గొలగమూడి కి వెళ్ళాము. మాకు పెసల సుబ్బరామయ్య సార్ గారు గురించి తెలియదు. మేము గొలగమూడి లో విచారించగా సుబ్బరామయ్య సార్ గారు సాయంకాలము బ్రహ్మంగారిమఠంలో సత్సంగం చేస్తూ ఉంటారు, అని చెప్పారు. వారి దర్శనం కోసం మేము బ్రహ్మంగారి గుడి కి వెళ్లి దర్శించుకున్నాం. మేము సైకిల్ యాత్ర చేశామని తెలుసుకొని శ్రీ సార్ గారు "అయ్యా మీరు చరితార్థులయ్యారు" అంటూ దీవించారు. ప్రథమ దర్శనంలోనే మేము ఆకర్షించబడ్డాము. అటు తరువాత గొలగమూడి కి వెళ్లినప్పుడల్లా సుబ్బరామయ్య సార్ గారిని దర్శించేవారము. నేను 2021 లో గొలగమూడి లో ఉండి 11 రోజులు దీక్ష చేశాను. ఉదయం నుండి సాయంకాలం వరకు పారాయణం చేస్తూ ప్రదక్షిణ చేస్తున్నాను. మధ్యాహ్నం రెండు గంటల నుండి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి


నాలుగు వరకు గుడి తలుపులు మూసేసినందువలన నేను సుబ్బరామయ్య సార్ సమాధి చుట్టూ పారాయణ చేస్తూ ప్రదక్షిణ చేసేవాడిని, రెండు గంటల నుండి ఐదు గంటల వరకు. అలా 11 రోజులు ప్రదక్షిణలు చేశాను. నేను అప్పటివరకు ఆయన ఒక గొప్ప సాధకుడని అలాగే వెంకయ్య స్వామి వారి భక్తులని ఆయనకు ప్రదక్షిణ చేస్తే వెంకయ్య స్వామి వారికి చేసినట్లేనని భావించాను. అదేవిధంగా 2022 లో కూడా 13 రోజులు మధ్యాహ్నం 2 ఓ క్లాక్ టు ఫైవ్ ఓ క్లాక్ దాకా ప్రదక్షిణలు చేశాను. అటు తర్వాత సుబ్బరామయ్య సార్ గారు అప్పుడప్పుడు స్వప్న దర్శనాలు ఇచ్చేవారు. 2023లో కార్తీక మాసంలో 21 రోజు దీక్ష చేయాలని గొలగమూడి కొచ్చాను. అప్పుడు విపరీతమైన వర్షాలు వచ్చాయి. 15 డేస్ ఆగకుండా వచ్చాయి. అప్పుడు నేను "డి బ్లాక్ రూమ్ లో ఉన్న సాయంకాలం నాలుగు గంటల సమయంలో రూమ్ లో నుండి బయటకు వస్తున్నాను. అక్కడ అన్ని నీళ్లు నిలిచాయి. అవి టైల్స్ కాబట్టి నేను నడుస్తూ ఉండి జారీ కింద పడ్డాను. వెంటనే రెండు చేతులు సపోర్ట్ చేశాను. నేను బరువు ఎక్కువగా ఉండటం వల్ల నా రెండు భుజాలు కొంత డిస్టర్బ్ అయ్యాయి. అప్పటినుండి నాకు కుడివైపు భుజం నుండి మణికట్టు దాకా చేయి లాగేసేది. ఒకే చోటు నిలుచుకుంటే విపరీతంగా లాగేసేది. ఆ చేయి కదులుతూనే ఉండాలి. కుడివైపే తిరిగి పడుకోవాలి. ఎడమవైపు పడుకోగానే చెయ్యంతా మణికట్టు దాకా లాగుతుండేది. నిద్ర పట్టేది కాదు. అలాంటి పరిస్థితుల్లో నేను ట్రీట్మెంట్ కూడా చేయించుకోలేదు. ఎవరికీ చెప్పలేదు. ఒకనాటి రాత్రి శ్రీ సుబ్బరామయ్య సార్ గారు కలలో కనిపించి అయ్యా నీకు నొప్పి లేకుండా పోయినా మరలా వస్తుంది. మణికట్టు దాకా వస్తుంది అని చెప్పారు. త్వరలోనే తగ్గిన నొప్పి శ్రీ సార్ చెప్పినట్లుగా ఒక నెల తర్వాత మరలా వచ్చింది. ఎప్పుడు నయమవుతుందో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్ చెప్పలేదు అందువలన నేను కూడా స్వామి చెప్పిన సూక్తి “నొప్పి ఎంత అనుభవిస్తే అంత మంచిది గదయ్యా!” ను గుర్తు పెట్టుకొని ఏ మందులూ వేసుకోలేదు. దాదాపు మూడు నెలలు ఆ నొప్పి అనుభవించాను. ఆ తర్వాత నొప్పి రాలేదు. ఆ విధంగా రాబోవు దాన్ని సార్ ముందుగా సూచించారు. అంతేగాకుండా సార్ గమనిస్తున్నారు అనే విషయాన్ని నాకు బాగా తెలియచేసారు.

మదన్ కుమార్ గారు ఇలా చెపుతున్నారు

***శ్రీ సుబ్బరామయ్య మాస్టర్- విష్ణువు- మా గురువుగారు***

17.08.2019


నేను ఒక రోజున కాక బలికి అన్నం సమర్పిస్తూ ఉంటే ఒక కోతి నా చేతిలో నుంచి నేను పెట్టకముందే ఆహారాన్ని లాక్కుంది అది చూచి నేను కొంచెం భయంగానూ, అసహనంగా ఫీలయ్యాను. నాటి రాత్రి కలలో భగవాన్ శ్రీ రమణ మహర్షులు, ప్రక్కనే శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారు కనిపించారు. నేను నా ఇంటర్మీడియట్ స్నేహితునికి వారిరువురిని చూపిస్తూ భగవాన్ రమణ మహర్షులు నీకు తెలుసు కదా! ఆ పక్కన ఉన్న వారు మా గురువుగారు వారి పేరు *విష్ణువు* అని చెప్తున్నాను. సుబ్బరామయ్య మాస్టర్ ని చూపిస్తూ ఆయన విష్ణువు అని ఎందుకు పేరు పెట్టుకున్నారంటే వారి గురువు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారు సాక్షాత్తు విష్ణు స్వరూపమే అందుకే వీరు విష్ణువు అని పేరు పెట్టుకున్నారు అని చెప్పాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఆ తర్వాత రమణ మహర్షి గారి చేతి నుండి ఆహారాన్ని కుక్కలు, పక్షులు, కోతులు అన్నీ తీసుకుంటున్నాయి. దానిని బట్టి నేను నిన్న కోతి నా చేతిలో ఆహారం లాక్కుంటే అసహ్యించుకోవడం తప్పు అని బోధించారని అర్థమయ్యింది.

**ఓం నారాయణ - ఆదినారాయణ**

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

16-జులై-2005

- కఠోర నియమ పాలన: సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ సాధించటం.
- ధర్మం, ధర్మం మనసును జాగ్రత్తగా ధర్మ మార్గంలో నడిపించాలి.
- పదిమంది పని ఇచ్చినా చేయగలిగేటట్లు ఉండాలి మరియు చేయాలి ఎందువలన అంటే అది సాయిబాబా పని కాబట్టి.

24-జులై-2005

- పిల్లలు వృద్ధిలోకి రావాలి అంటే డబ్బులు సంపాదించడం ఆస్తులు కూడబెట్టడం కాదు. తృప్తి శాంతి ఆనందాలతో జీవించటం.
- ధర్మం తప్పకుండా ఉంటే మనకే కాదు మన పిల్లలకు కూడా ఆనందంగా ఉంటుంది.
- ఒకే చూపు ఉండాలి. గురువు, గురువు! అంతే! అదే చూపు ఉండాలి.
- తీవ్ర ప్రయత్నం చేయాలి భూమి నుండి చంద్రమండలంలోకి వెళ్లే రాకెట్టు భూ కక్ష్య దాకా ఎంత ఇంధనం కావాలో అంత ఇంధనం భూ కక్ష్య నుండి చంద్రమండలంలోకి వెళ్ళటానికి కావాలి.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

- స్వామికి తీవ్రంగా చెప్పాలి. తిట్టు అరువు ఆయనకు చెప్తే అన్నీ చేస్తాడు.
- అంతయు మన మేలునకే!
- భయము, ఆందోళన, దుఃఖము ఉన్నాయి అంటే స్వామి మీద విశ్వాసం లేనట్లే.
- కఠోర నియమంపాలన చేయకుండా ఊరికే అలా అనుకున్నాను స్వామి అంటే అక్కడే ఉండు అని అంటారు. పునరపి జననం పునరపి మరణం!
- అనుభవం వస్తే ఆయన మీద ఉండే భక్తి విశ్వాసాలు వేరుగా ఉంటాయి.
- మనకిచ్చిన పని బాగా చేయాలి. ధర్మం బాగా నెరవేరిస్తే స్వామి మన బలహీనతలు తొలగించేస్తాడు.
- శ్రమతో సేవ సేవతో కైవల్యం!

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

### 6.12) 4-7-05న శ్రీమతి లక్ష్మక్కకి: స్వామి ఎలా బలహీనతలు బయటకు తెప్పించి వాటిని తీసేస్తారో చెప్తుతూ

OM

గొలగమూడి, 04-07-2005

పూజ్య గురు బంధువు లక్ష్మక్క కు నమస్కారములు,

శ్రీ స్వామివారు మనలోని బలహీనతలు బయటికి రప్పించేందుకు ఎలాంటి పరిస్థితులు ఏర్పరుస్తారో చూడండి. ఆ బలహీనత బయటపడనిదే మనకలాంటి బలహీనత ఉందని మనకు తెలియదు. దానిని పోగొట్టుకునే తీవ్ర ప్రయత్నం చేయము. శ్రీ సాయి మాస్టర్ నిలయం కట్టించి నాలోని ఎన్నో బలహీనతలు ఎలా తొలగిస్తున్నారో చూడండి. మొన్న 20 సంవత్సరాల ఎం.బీ.బీ.ఎస్ చదివే అమ్మాయి దీక్ష చేయాలంటే ఉండమన్నాను. ఆమె ప్రవర్తన నచ్చక ఖాళీ చేయమన్నాను. తప్పు చెప్పమన్నది. చెప్పాను. ప్రమాణాలు చేస్తానన్నది. మాటకు మాట అరిచేసాను.

అసలు అరవడం ఎందుకు? మెల్లగా తప్పు చెప్పకుండానే ఖాళీ చేయి అంతే. మీ తప్పులు చెప్పేందుకు మేము లేము. మీకు 40 రోజులు ఉంచుతామని రాసి ఇవ్వలేదు అని మెల్లగా చెప్తే పోతుంది కదా.

**“వాక్ పౌరుష్యమేవచ అజ్ఞానం అన్నారు” గీతలో - నాకు పౌరుష వాక్యములు ఆడటం చెడ్డ అలవాటు. దానిని పోగొట్టాలని శ్రీ స్వామివారి తపన**.


ఈ శ్రీ సాయి నిలయం కట్టించి, అందులోకి ఆమెను ప్రవేశపెట్టి నా చేత పరుష వాక్యములు అనిపించి, అది తప్పు అని నాకే తెలిపి - అలాంటి సన్నివేశాలు లో శ్రీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

స్వామివారు ఎలా ప్రవర్తించారో గుర్తు చేసి- పౌరుష వాక్యములు భవిష్యత్తులో పలుకరాదు  అనే నిర్ణయం చేయించారు. **అలాగే ప్రతి వారికి అలాంటి విషమ పరిస్థితులు కలిగిస్తారు. ఆ పరిస్థితులను మనం నేర్పరి అయిన నావికుని వలే ఉపయోగించుకుని మన లోపాలు సరిదిద్దుకోవాలి. మన లోపాలు ఏమిటో తెలియకుంటే కోటికంఠాలతో ఘోషిస్తాడు శ్రీ స్వామి.** శ్రీ స్వామి వారివలే చక్కగా ఆత్మలో బోధ చేయగల వారెవరూ లేరని నా నమ్మకం. శ్రీస్వామి వారి కృప ఎప్పుడూ సదా మనందరికీ ఉండాలని ప్రార్థిస్తూ.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

8.13)  02-08-2005న సాయి కి: మాధవదాసు గారి తీవ్ర ప్రయత్నం - గురుభక్తి.

గొలగమూడి, 02-08-05

Dear Sai,


నిన్న శరణాగతిని గూర్చి శ్రీరమణమహర్షి గారి వాక్యం వ్రాసాను. ఇందులో శ్రీమాధవదాసుగారి ఆచరణ ఎంతగొప్పగా ఉందో గమనించాలి. శ్రీమాధవదాసు గారు మరియు వారి గురువుగారు యమునానదీ తీరాన ఘోరారణ్యములో పోతున్నారు. గురువుగారు నడవలేనప్పుడు శ్రీమాధవదాసుగారు వారిని తన భుజాన ఎత్తుకుని నడిచిపోతున్నాడు. ఒకచోట గురువుగారు తనకు దాహం అధికంగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి తాగేందుకు నీరు తెమ్మని మాధవదాసును అడుగుతాడు. అప్పుడు మాధవదాసుగారి స్థానంలో నేను ఉంటే - ఓ గురువుగారు ఈ ఘోరారణ్యములో నీరు ఎక్కడుందో తెలియదు. నా కాళ్లకు చెప్పులు లేవు. కనుక దయచేసి కొంతసేపు ఓపిక పట్టండి. ప్రక్క గ్రామానికి చేరి తాగుదాము. నా పైన ఎక్కండి మోసుకుపోతాను, అని సలహా ఇచ్చేవాడిని. కానీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మాధవదాసు గురువుగారి మాటకు ఎదురుచెప్పని ఉత్తమ శిష్యుడు. వెంటనే చెంబు తీసుకుని నీటికొరకు ఆ ఘోరారణ్యములో వెతుకుతూ వెళుతాడు. నీటి కొరకు వెతికి వెతికి వేసారి, దారి తప్పి చాలా తీవ్రంగా బాధపడుతున్నాడు. అలాంటప్పుడు తన గురువు గారు హంసరూపములో ఆకాశమున వచ్చి మాధవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి. హంసలు మనుష్యభాషను అర్థం చేసుకుని మనుష్యభాషలో మాట్లాడుతాయి. **ఇదంతా మాధవదాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటి కొరకు ప్రయత్నము కాదు, తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డం తిరిగి ఉండేదే.** ఈ కథను చదివి వినిపించు కోవడం ద్వారా శ్రీవెంకయ్యస్వామి వారు మనకు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలో అనేదాన్ని బోధిస్తున్నారు. ఈ బోధను జన్మ సంస్కారముగల రోశిరెడ్డి ఆచరించి చూపారు. తనకు కళ్ళు కనపడని చివరిదశలో కూడా ఆహారం తీసుకోనందున బలహీనంగా చాలా బలహీనంగా ఉండే దశలో కూడా శ్రీస్వామివారి ఆజ్ఞమేరకు నిత్యం బిక్ష చేయడమనే కార్యం నెరవేర్చాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. గనుకనే భిక్షాటనానికి స్వల్పంగా చూపువచ్చి కొండంత బలంవచ్చేది. భిక్ష నుంచి ఆశ్రమం చేరగానే చూపుపోయి బలంపోయి పడుకునేవాడు. అదే గురుమహిమ. **కనుక గురువుగారి ఆజ్ఞను పాటించి తీవ్రాతి తీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం. మిగిలినదంతా వారి దయ.** శ్రీస్వామివారి కృప సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ,

మీ పె. సుబ్బరామయ్య.


*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## శ్రీమతి లక్ష్మి గారికి : విజయదశమి న శ్రీ సార్ ధ్యానం లో సంభాషణ - మాస్టర్ సత్సంగం చేయించడం

గొలగమూడి

అమ్మా! ఈ రోజు విజయదశమి, శ్రీ మాష్టారుగారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు. రోజు కంటే పదినిమిషాలు ముందుగానే ధ్యానానికి కూర్చున్నాను.

ఎంత చిత్రమో చూడండి, నిత్యం ధ్యానంలో మాష్టారి రూపాన్ని ధారణ చేస్తూ హాయిగా కూర్చునే వాణ్ణి. ఈ రోజు నాకు తెలియకుండానే సాయి రూపం ధారణ చేస్తూ కూర్చున్నాను. పది నిమిషాల తరువాత "ఈ రోజు విజయదశమి, బాబా సమాధి పొందిన పుణ్యదినం. నాకు తెలియకుండా ఆ మహనీయమూర్తి రూపాన్ని ధ్యానించేటట్లు చేశారు" అని తెలిసింది. **అన్ని నదులు కలిసేది సముద్రమే అయినా, ఆ మహనీయులు మాత్రం మన భావనా స్థితిని బట్టి అనుగ్రహిస్తున్నారని ఋజువు చేస్తున్నారు.**

**ధ్యానంలో మాష్టారు,** వారి సంభాషణ రీల్ తిరిగొచ్చింది.

మా గ్రామంలో రామ **మందిరంలో సత్సంగం చేయమని పదే పదే చెబుతున్నారు.** సార్ నాకు పుస్తక జ్ఞానం లేదు. దానికి తోడు తెలిసింది ఆచరించలేను. సత్సంగం చేయలేనుసార్, అంటే వారన్నారు. "ఆచరించగలిగితే సత్సంగం ఎందుకు? అందరినీ అనుగ్రహించడమే. అలా అనుగ్రహించేందుకు ఆచరణ, ఆచరణ కొరకు సత్సంగం ఎంతో అవసరం. నీవు ఒక్కడివే పారాయణ చేసేటప్పటి కంటే పదిమంది ఎదుట బాబా లీలలు చెప్పుకునేటప్పుడు నీ హృదయానికి నీవే ఘాటుగా సుత్తి దెబ్బ కొట్టుకోవడం జరుగుతుంది. గనుక మనకు ఆచరణ కుదరాలంటే సత్సంగం చచ్చిన దాకా చేయవలసిందే."


అందరూ అంతేనా సార్ ? అని అనక ముందే మాష్టారు అందుకున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

"శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ స్వామి సమర్ధులతో మనం పోల్చుకోకూడదు. నేను చేస్తున్నది కూడా అదే. విద్యానగర్ రాగానే బాబాను ప్రార్ధించింది సత్సంగం కొరకే. ఒక్కడవే పారాయణ చేస్తుంటే అంత తీవ్రంగా దెబ్బ తగలదు. దెబ్బ తీవ్రంగా తగలనిదే మన సంస్కారాలు మారవు."

**"ఇక పుస్తక జ్ఞానం లేదంటావా - అది నీవు ఎన్ని పుస్తకాలు చదివినా రాదు. సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది. సత్సంగం చేసి చూస్తే నీకే తెలుస్తుంది అన్నారు." అది అక్షరాల నిజం.** ఈ సంభాషణంతా పూర్తయినదాకా అదే ధ్యానం అయింది. అయితే రోజు కంటే తీవ్రంగా, అప్రయత్నంగా మాష్టారుతో మానసికంగా సంభాషించ గలగడం ఈ విజయదశమికి ఒక గొప్ప కానుక నాకు దొరికినట్లుంది.

**"శ్రీ సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది"** ఇది నూటికి నూరుపాళ్ళు సత్యం.

గుడ్డిగా మనం వారి మాట పాటించడమొక్కటే కర్తవ్యం. వారి మాట వినకుండా నేనెన్ని నెలలు వృధా చేశానో (అంటే సత్సంగం చేయలేదు).

"మీరున్న చోట సత్సంగం చేయండి నాకు లక్షలిచ్చినట్లు" అన్న మాష్టారు గారి వాక్యం ఆచరించ బట్టే.

1. ఆయాసం బాధనుండి బయట పడ్డాను
2. చీకు చింతా లేకుండా తృప్తి గా ఉండగలుగు తున్నాను.

ఈ విజయదశమి సందర్భంగా శ్రీ మాష్టారు గారిని ఈ లెటరు వ్రాస్తూ మరికొంత సేపు తలచు కోగలుగుచున్నాను. మీ కాలం వ్యర్థం చేశానేమో క్షమించండి.

నమస్తే

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

పె. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## అనుబంధం - మహాత్ముల దర్శన ఆశీస్సులు

### అరుణాచల స్మృతులు - మదన్ కుమార్
### ఓం నమో భగవతే శ్రీ రమణాయ

03.11.2024

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి దయవలన అరుణాచలం పుణ్యక్షేత్రం దర్శనము ఎంతో గొప్పగా జరిగినది అందుకు నేను పరమ గురువులందరికీ కృతజ్ఞతతో నమస్కరిస్తున్నాను.

శ్రీ రామకృష్ణ పరమహంస చెబుతారు సంవత్సరానికి రెండు మూడు రోజులైనా ఏకాంత వాసము భగవంతుని యందు నిశ్చలమైన భక్తి గృహస్థునికి అవసరము అని ఆ మాట ఆధారంగా నేను అరుణాచలం వెళ్లి మూడు రోజులు అంటే ఒకటి రెండు మూడు (1,2,3)నవంబర్ తేదీలలో (శుక్ర, శని, ఆదివారాలు) ఆ క్షేత్రం మరియు రమణాశ్రమం దర్శించాలని మనసులో భగవంతున్ని గాఢంగా కోరుకున్నాను.


మనం కోరుకున్నవన్నీ జరగాలని లేదు ఎందుకంటే ఇప్పటికి రెండు సంవత్సరంల నుంచి నేను అరుణాచలం వెళ్దామని ఎంతో ప్లాన్ చేసినప్పటికీ అది నాకు వీలుపడటం లేదు. ఒకసారి మిత్రులతో వెళ్లాలని ప్లాన్ చేసినప్పటికీ చివరి నిమిషంలో ఆగిపోయింది. ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీ వెళ్లాలని రమణాశ్రమంలో మార్చి నెలలోనే అకామిడేషన్ బుక్ చేసుకున్నాను. దురదృష్టం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

కొద్దీ ఆ ప్రయాణం కూడా ఆఫీసులో సెలవుదొరకని కారణాల వలన వాయిదా పడింది.
అందుకని ఈసారి ముందు ఎటువంటి ప్లాన్ లేకుండా మనసుకు ఎప్పుడు గాఢంగా అనిపిస్తే అప్పుడు ఆయన దగ్గరికి వెళ్లాలని నిశ్చయించుకుని ఈ శుక్ర, శని ఆదివారాలు ఆ దివ్య సన్నిధిలో గడపడానికి వెళ్లాను. జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేని దివ్యమైన అనుభూతులను ఆ అరుణాచలేశ్వరుడు నాకు ప్రసాదించారు.

గురువారం అక్టోబర్ 31వ తేదీ దీపావళి పండుగను ఎంతో వైభవంగా ఇంట్లో జరుపుకున్నాము. తర్వాత రోజు శుక్రవారం అరుణాచలం బయలుదేరడానికి తెల్లవారుజామున 3:00కి నిద్ర లేచాను. చెన్నై కి (మాధవరం) బస్సులో వెళ్లి ఆక్కడ నుంచి అరుణాచలం 10:30 గంటలకు బస్సులో చేరుకున్నాను.


అరుణాచలంలో దిగగానే మనసు ఎంతో గొప్ప శాంతిని అనుభవించింది. గురు బంధువు ద్వారా ఏర్పడిన పరిచయం వలన వేరొక వ్యక్తితో ఫోన్ చేసి రమాణాశ్రమం దగ్గర రూము అడ్రెస్స్ గురించి మాట్లాడాను. రూమ్ వరకు వెళ్లడానికి బాడుగకు తీసుకున్న ఆటో వానితో కొంత వాగ్వాదం జరిగింది. అతను నన్ను దబాయించడానికి చూశాడు కానీ నా మనసు ఎటువంటి కలత చెందకుండా నేను ముందు మాట్లాడుకున్న అమౌంట్ ఇవ్వడానికి నిశ్చయంగా అలానే ఉన్నాను. తర్వాత అతను కూడా దానికి ఒప్పుకొని వెళ్ళిపోయాడు. తర్వాత రూమ్ కెళ్ళి ఫ్రెషప్ అయ్యి అరుణాచలేశ్వరుని దర్శనం చేసుకోవాలని నా ఆలోచన. కానీ నాకు రూమ్ అరేంజ్ చేసిన వ్యక్తి దగ్గరలోని యోగి రామ సూరత్ కుమార్ బాబా ఆశ్రమం ఉందని అక్కడ దర్శనం చేసుకుని మధ్యాహ్నం ప్రసాదం తిని అరుణాచలేశ్వర దర్శనానికి వెళ్ళమని సలహా ఇచ్చారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## యోగి రామ సూరత్ కుమార్ ఆశ్రమ దర్శనం

అరుణాచల వాసి సలహా ప్రకారం 12 గంటలకి యోగి రామ సూరత్ కుమార్ బాబా ఆశ్రమానికి వెళ్లాను. అప్పుడే మధ్యహ్న హారతి మొదలవుతుంది. వారు ఎగ్జిబిషన్ దర్శనం త్వరగా ముగించుకొని ఆరతిలో పాల్గొనమని చెబుతున్నారు. అలాగే 12:30 వరకు హారతిలో పాల్గొన్నాను అక్కడ హారతి పాట పాడారు ఆ తరువాత యోగి రామ సూరత్ కుమార్ బాబా నామస్మరణ చేశారు. ఆరతి పాట, తన్మయత్వంలో వారు చేసే నామస్మరణ నా హృదయాన్ని కూడా ఆ స్థితికి తీసుకెళ్ళాయి.

ఆశ్రమం కి వచ్చేటప్పుడే ముందుగా మనసులో నిశ్చయించుకున్నాను. ప్రతి దగ్గర దర్శనానికి పోయినప్పుడు త్వర త్వరగా అక్కడున్నదేదో పరిగెత్తుతూ చూసేసి వెళ్లిపోవడం అనేది కాకుండా ఎక్కడ ఉండిన అక్కడ పూర్తిస్థాయిలో అనుభూతిని పొందుతూ సూక్ష్మంగా ఆ మహనీయులు నడియాడిన స్థలంలో వారి దివ్య సన్నిధిని పూర్తిగా అనుభవించాలని నిశ్చయించుకున్నాను. అందువలన హారతి అయిపోయిన తర్వాత యోగి రామ సూరత్ కుమార్ బాబా గారి ఎగ్జిబిషన్ ని మరొకసారి( బొమ్మలతో చేయబడిన ఆయన జీవిత చరిత్రను) నిదానంగా ఒకటి ఒకటిగా చూసుకుంటూ ఒక గంట సేపు గడిపాను.

యోగి రామ సూరత్ కుమార్ బాబా గారు ఉత్తరప్రదేశ్ జిల్లా గంగానది తీరాన ఒక చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకి 13వ ఏట బావి దగ్గరికి నీరు చేదుతున్నప్పుడు ఒక చిన్న పక్షిని ఆయన తాడుతో కొట్టడం అది వెంటనే అక్కడికక్కడే చనిపోవడం ఆయన హృదయాన్ని కలచివేసి చావు పుట్టుకలు, కాలం గురించి, జీవం గురించి, సుదీర్ఘమైన ఆలోచనలుతో గడపసాగారు. ఆ తర్వాత ఆయన డిగ్రీ చదివి టీచర్ ఉద్యోగంలో చేరారు. కొంతకాలానికి పాండిచ్చేరిలో ఉన్న అరవింద్ ఆశ్రమం, అరుణాచలంలో రమణాశ్రమం, కేరళ లో ఉన్న ఆనందాశ్రమాన్ని దర్శనం చేసుకున్నారు. 1950లో భగవాన్ రమణ మహర్షి ఆ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

తర్వాత కొంతకాలానికి అరవింద్ యోగి శరీరం చాలించడం ఆయన్ని ఎంతో కలచివేసింది.

ఆయన టీచింగ్ ప్రొఫెషన్ తీసుకొని ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శవంతమైన పాఠాలను బోధించేవారు. ఒకానొక రోజు వివేకానందుడి అంతర్వాణి ఆయనకు వినబడినది "నీవు చేయవలసిన కార్యం ఇంకా వేరే ఉన్నది బయలుదేరు" అని చెప్పారు. అప్పుడు ఆయన అక్కడి నుంచి రమణాశ్రమం, అరవింద్ ఆశ్రమం వచ్చి ఆ తర్వాత ఆనందాశ్రమంలో గురు రామదాసు సన్నిధిలో కొంతకాలం స్థిరపడ్డారు. అక్కడ ఆయన ఒక వారం రోజులు ఏకదీక్షగా నామస్మరణ చేస్తూ సమాధి స్థితిని అనుభవించారు. ఆ తర్వాత వారి గురువు రామదాసు గారు వారిని సంసారం అనే అరణ్యంలోకి వెళ్లి జీవుల బాగోగులనే దైవకార్యాన్ని నిర్వర్తించమని ఆయనని ఆశ్రమం నుంచి వెళ్లేందుకు అనుమతించారు.

ఆ తర్వాత యోగి రామ సూరత్కుమార్ బాబా గారు అరుణాచలం వచ్చి 17 సంవత్సరములు అరుణాచల వీధులలో బిక్షగానిలా తిరుగుతూ ఉండేవారు. తనని తాను బిక్షగానిగా చెప్పుకునే బాబా గారు మై name is my మెసేజ్ టు ద వరల్డ్ (యోగి రామ సూరత్ కుమార్) అని చెప్పారు. ఇక్కడ గడిపిన 2 1/2 గంటలు ఆ మహనీయుని దివ్య సన్నిధిని సూక్ష్మాతి సూక్ష్మంగా అనుభవిస్తూ మనసు, హృదయం ఉప్పొంగాయి. ఆ తర్వాత ఆశ్రమం వారు మధ్యాహ్న అన్న ప్రసాదాన్ని ఇచ్చారు ఎంతో తృప్తిగా భోజనం చేసి అరుణాచలేశ్వరుని దర్శనానికి బయలుదేరాను.

**అరుణాచలేశ్వరుని దర్శనం :**


ఐదు సంవత్సరముల క్రితం 2019 మే నెలలో అరుణాచలం క్షేత్రానికి నేను మా తమ్ముడు మొట్టమొదటిసారి వచ్చాము. ఆరోజు చైత్ర పౌర్ణమి అన్న విషయం మాకు అవగాహన లేనందున మొట్టమొదటిసారి జన ప్రవాహం అంటే ఏమిటో అనుభూతిని పొందాము. కొన్ని లక్షలమంది అంటే సుమారు 20 లక్షల మంది గిరి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రదక్షిణ చేశారని తర్వాత రోజు పేపర్లో చూస్తే తెలిసింది. ఒక్కసారిగా అంతమంది మనుషుల్ని చూసేటప్పటికి ఒక రకమైన ఆశ్చర్యంతో కూడిన భయం కూడా కలిగింది. అప్పుడు చాలా త్వరగా (షుమారు 30 నిమిషాలలో) రమణాశ్రమం దర్శనం చేసుకుని ఆ తర్వాత గిరిప్రదక్షిణ మాత్రమే చేసి అరుణాచలేశ్వరుని గుడికి వెళ్లకుండానే తిరిగి వచ్చేసాం. అందువలన ఈసారి కచ్చితంగా అరుణాచలేశ్వరుని దర్శనం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను.

భగవంతుని ఆజ్ఞ లేనిదే మనకి ఎటువంటి దర్శనము కలగదు. అరుణాచలేశ్వరుని దేవాలయానికి రాజగోపురం దగ్గరికి రెండున్నర గంటలకు చేరాను. జనాలు చాలా ఎక్కువగా ఉన్నారు. ఉదయం అంతమంది లేరు కానీ తెలుగు వారికి కార్తీకమాసం మొదలవడంతో సాయంత్రానికి జనాలు ఎక్కువగా వచ్చారు భక్తులను విచారిస్తే ఒక గంటలో అవుతుందనుకున్న దర్శనం మూడు గంటలు పట్టింది. 50 రూపాయల టికెట్ తీసుకొని దర్శనానికి వెళ్లాను గుడికి 4 పెద్ద గోపురాలు ఉన్నవి. తూర్పున రాజగోపురం అలానే ఉత్తర, దక్షిణ, పడమరలలో పెద్ద గోపురంలు ఉన్నవి.


50 రూపాయల టికెట్ వెళ్లే మార్గమధ్యంలో వేయి స్తంభాల మండపం, అదేవిధంగా భగవాన్ రమణ మహర్షి తపస్సు చేసిన పాతాళ లింగము దర్శనం చేసుకున్నాను. అక్కడికి క్యూ లో ఉండేవాళ్ళు ఎవరూ వెళ్లట్లేదు కానీ నేను మాత్రం వెళ్లి దర్శనం చేసుకుని మళ్లీ క్యూ లైన్ లో వచ్చి జాయిన్ అయ్యాను. ఆవిధంగా అరుణాచలేశ్వరికి దర్శనానికి రెండు గంటలు క్యూలైన్లో వెళ్లాను. లోపల దివ్య తేజోమూర్తి దర్శనం చాలా అద్భుతంగా జరిగింది ఆ తర్వాత కొద్దిసేపు ఆయన సన్నిధిలో కూర్చుని ధ్యానం చేసుకున్నాను. బయటకు వచ్చాక అమ్మవారి దర్శనంకి క్యూ లైన్ ఉంది అక్కడ ఒక అర్థగంట పట్టింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఆ తరువాత అక్కడ ప్రసాదాలు ఇస్తున్నారు పులిహోర, లడ్డూలు అరిసెలు కొన్ని ప్రసాదాలు తీసుకుని పులిహోర అక్కడే తినేసాను. లోపల గుడిలో ఉన్నంతసేపు బాగా సెగగా ఉన్నది బయటకు వచ్చాక కొంచెం చల్లటి గాలివీస్తుంది. అరుణాచలేశ్వరుని దర్శనానికి వెళుతున్నప్పుడు ఒక పది నిమిషాలు పడిన చిరుజల్లుల వలన వాతావరణం అంతా చల్లబడింది మనసుకి ఎంతో ఉల్లాసాన్ని హాయిని కలిగించింది, మరియు అది ఎంతో శుభసూచకంగా కూడా కనబడింది.

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అరుణాచలేశ్వరుని దర్శనానికి వెళ్లడం చాలా ఆనందాన్ని కలిగి బయటకు వచ్చాక మనసుకి ఒక్కసారిగా ఆలోచన వచ్చింది, ఏమంటే! లోపల ఉక్కపోతకి కారణం అరుణాచలం పంచభూత లింగాలలో అగ్ని స్వరూపుడు కాబట్టి లింగం వేడిని ప్రజ్వలింప చేస్తుంది అందువలన వాతావరణ చల్లగా ఉన్నప్పటికీ లోపల మాత్రం దివ్యమైన తాపం ఉంది. అగ్ని లింగం యొక్క దర్శనం అనుభూతి చాలా గొప్పగా మధురంగా ఉంది ఆ తర్వాత బయలుదేరి రూమ్ కి వచ్చాను.

**రమణాశ్రమం నుంచి గిరి ప్రదక్షిణ:**


అరుణాచలేశ్వరుని దర్శించుకున్న తర్వాత రూమ్ కొచ్చి ఫ్రెష్ అప్ అయ్యి సాయంత్రం 6 గంటలకి రమణాశ్రమం వెళ్లాను. అప్పటికే శ్రీ చక్ర పూజ మాతృభూతేశ్వరి ఆలయంలో జరుగుతున్నది ఎన్నో సంవత్సరంల తర్వాత అంటే సుమారు ఐదు సంవత్సరములు తర్వాత రమణాశ్రమం రావడం, భౌతికంగా ఆశ్రమాన్ని దర్శించుకోవడం చాలా ఉద్విగ్నత కు లోనయ్యాను. అమ్మవారి సన్నిధిలో శ్రీ చక్ర పూజ జరిగేంతవరకు గడిపాను ఆ తరువాత అక్కడ నామం పెట్టుకొని రమణ భగవాన్ సన్నిధికి వెళ్లి దర్శనం చేసుకున్నాను ఆ సమాధి మందిరానికి ఒక ప్రదక్షిణ చేసి హాల్లో కూర్చుని మెడిటేషన్ చేశాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

అక్కడ కూర్చున్న కొద్దీ క్షణాలలో నిశ్శబ్దపు జ్వాలలు నన్ను మింగేశాయి. హృదయాకాశంలో ఒక్కసారిగా "ఇక్కడ ఎవరు కూర్చున్న వారు నిశ్శబ్దాన్ని వినగలరని" అనిపించింది. అక్కడ భగవాన్ సన్నిధిలో మన గురు బంధువులను, మిత్రులను కుటుంబ సభ్యులను అందరికీ వారి కృప అనంతంగా ప్రసరించాలని, అది ఎపుడూ ప్రసరిస్తూనే ఉన్నదని  అందరూ దానిని గుర్తించాలని  సర్వేజనా సుఖినోభవంతు! అని హృదయపూర్వక ప్రార్ధన చేశాను. రమణాచలంలో రాత్రి 8 గంటలకు ప్రసాదం పెట్టారు. ఆ తర్వాత రమణాశ్రమం నుంచి గిరిప్రదక్షిణ మొదలుపెట్టాను.

అరుణాచలేశ్వరుని దర్శన సమయంలోను గిరిప్రదక్షిణ సమయంలోను వీలున్నంతవరకు నామస్మరణ చేయాలి అని అరుణాచల శివ, ఓం నమః శివాయ నామస్మరణ చేస్తూ ఉన్నాను. మనసుకి చాలా హాయిగా ఉంది .మొదట్లో కొంచెం కాళ్ళకి ఇబ్బంది అనిపించింది. గిరి ప్రదక్షణ మొత్తం 14 కిలోమీటర్లు, అరుణాచల ఆలయం రాజగోపురం  నుంచి గాని లేదా రమణాశ్రమం నుంచి గాని గిరిప్రదక్షిణను మొదలుపెట్టి మరల అక్కడ వచ్చేంతవరకు చేస్తారు. పౌర్ణమి రోజుల్లో చాలామంది గిరిప్రదక్షిణ చేస్తారు ఈరోజు మామూలు రోజు అయినప్పటికీ ఎక్కడ తెగిపోని దారం వలే భక్తులు గిరిప్రదక్షిణ చేస్తూనే ఉన్నారు.


ప్రదక్షిణ మార్గంలో అష్టదిగక్కులను పరిపాలిస్తూ కాపాడుతున్న అష్ట లింగాలు ఉన్నాయి. ప్రతి లింగం దగ్గర పెద్ద బోర్డులు పెట్టి ఉంటాయి. మనము గుర్తించడానికి ఏమి ఇబ్బంది కలగదు. మార్గ మధ్యలో ఎంతోమంది సాధువులు సన్యాసులు మార్గమంత ఫుట పాత్ మీద ఉన్నారు. వాళ్ళందర్నీ చూసి వీళ్లందరినీ ఇక్కడ కట్టి పడవేసిన శక్తి ఏమై ఉంటుందో అనిపించింది. వారిదగ్గర ఒక చిన్న సంచి, చేతిలో ఒక బిక్ష పాత్ర తప్ప ఇంకేమి లేవు. మన అవసరాలు ఎంత తక్కువగా ఉంటే మనం ఆనందానికి అంత దగ్గరగా ఉంటాము అనిపించింది. అందరికీ ఎంతో కొంత బిక్ష వేస్తే బావుండాలి అనిపించి దొరికినంత చిల్లర తీసుకుని సుమారు 7 కిలోమీటర్ల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వరకు సాధువులందరికీ కొంత చిల్లర వే. గిరిప్రదక్షిణలో మరొక విశేషమేమంటే 99 శాతం మంది తెలుగువారే కనిపించారు. ఎక్కడ నేను ప్రదక్షిణ మొత్తంలో తమిళం కాని కన్నడ గాని వినలేదు ఎక్కడో ఒకటి రెండు కుటుంబాలు తప్ప మిగిలిన వారందరూ తెలుగు వారే, బహుశా కార్తీక మాసం మొగ్దలు కాబట్టి తెలుగు వారు ఎక్కువుగా వచ్చారు అనిపించింది.

నేను మాత్రం నామస్మరణతో ప్రతి లింగం దగ్గర నమస్కారం చేసుకుంటూ మధ్యలో ఒకరిద్దరితో అవసరం మేర మాట్లాడుతూ గిరిప్రదక్షిణ కొనసాగించాను. మొదటి ఏడు కిలోమీటర్లు బాగానే ఉన్నప్పటికీ తర్వాత ఒకటీ రెండు కిలోమీటర్లు ఆకలి వలన కొంచెం ఇబ్బంది అనిపించింది.  మధ్యలో ఇడ్లీలు తిన్నాను. దారి పొడవునా హోటళ్ళు, కాళ్ళకి మసాజ్ సెంటర్ లు ఉన్నాయి. మార్గమధ్యంలో రెండు కిలోమీటర్ల కి ఒక దగ్గర పెద్ద హోర్డింగ్ లు మనం ప్రస్తుతం ఎక్కడ ఉన్నది ఆ తర్వాత మనం ఏ లింగాలని దర్శనం చేసుకోవలసినది అరుణాచలం గిరిప్రదక్షిణ మొత్తం పెద్ద మ్యాపు వేసి ఉన్నారు. అది భక్తులకు ఎంత దూరం గిరిప్రదక్షిణ చేసామని ఇంకా ఎంత మిగిలి ఉన్నదని ఏ ఏ పుణ్యస్థలాలు దర్శించుకోవాలనే విషయం తెలుసుకోడానికి చాలా చక్కగా ఉపయోగపడుతుంది.


అష్ట లింగములతో పాటు సూర్య లింగము ఆ తర్వాత కొంత దూరంలో చంద్రలింగం కూడా దర్శనం చేసుకున్నాను. ఎంతో మంది సిద్ధ పురుషుల ఆశ్రమాలు ఉన్నాయి. కానీ అన్ని మూసివేసి ఉన్నాయి. ఆ తరువాత మోక్షమార్గము అని ఒక దగ్గర భక్తులు  రెండు పెద్ద బందరాళ్ళ మధ్య సన్నటి సందు గుండా అవతల నుంచి ఇవతలకి ప్రవేశిస్తున్నారు. నాకు ఎడమ భుజం ఇబ్బంది ఉండటం వలన నేను ఆ ప్రవేశాన్ని చేయలేదు. ఆ తర్వాత సుమారు నాలుగు కిలోమీటర్లు ఆగకుండా రమణాశ్రమం వచ్చేంతవరకు కొంచెం కాళ్లు నొప్పులు అనిపించినప్పటికి లెక్కచేయకుండా భగవంతునికి నమస్కారం చేసుకుని నామస్మరణ చేస్తూ రమణాశ్రమం వరకు వచ్చి బయట నమస్కారం చేసుకొని గిరిప్రదక్షిణ ముగించాను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఈ కొండే శివుడిగా ఉండి అన్ని జీవుల బాధలను కోరికలను తీర్చుతున్నారు. ఎంతోమంది ముముక్షువులకు మార్గదర్శకుడు గా సిద్ధిని ప్రసాదిస్తున్నారు.

గిరి ప్రదక్షణ ముగించుకొని రూమ్ కి వచ్చేటప్పటికి రాత్రి రెండు గంటల సమయం అయింది రూమ్ కి వచ్చి వేడినీళ్లలో పాదాలను కొంచెం మర్దన చేసుకుని స్నానం చేసి అరుణాచలేశ్వరి దర్శనం యొక్క శుభస్మృతులను స్మరించుకుంటూ పడుకున్నాను. ఉదయాన్నే ఎనిమిది గంటలకు మేలుకువ వచ్చింది. తర్వాత కాలకృత్యాలు తీర్చుకుని రమణాశ్రమం బయలుదేరారు.

## రెండవ రోజు రమణాశ్రమం దర్శనం

రెండవ రోజు సమయం ఎక్కువగా ఆశ్రమానికి కేటాయించాలని ఆశ్రమంలో ఉన్న ప్రతి చూడదగ్గ దానిని నిదానంగా ఏమేమి ఉన్నాయో గమనించాలని అనుకున్నాను. రమణాశ్రమంలోకి రాగానే అక్కడ నుంచి అరుణాచల శిఖరం దర్శనం చేసుకొని ఆ తర్వాత మాతృభూతేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకుని, భగవాన్ సమాధి మందిరం ఒక ప్రదక్షిణ చేసి హాలులో కూర్చొని ఐదు నిమిషాలు ధ్యానం చేశాను. ఉదయం 10 గంటలకు రమణాశ్రమం వారు బిక్ష ఇస్తారు ఆ ప్రసాదం తీసుకోడానికి లైన్లో వెళ్లి నిలబడ్డాను. ఎన్నో సంవత్సరములుగా రమణాశ్రమంలో ప్రతిరోజు ఉదయం 10 గంటలకు సాధువులకు మొదటిగా బిక్ష ఇచ్చి ఆ తర్వాత ఆశ్రమం దర్శనానికి వచ్చిన భక్తులకు ఇవ్వడం జరుగుతుంది. ఇది ఆశ్రమం ఏర్పడిన మొదటి నుంచి జరిగే నిరంతర ప్రక్రియ.


ప్రతిరోజు భగవాన్ బోధలు గురించి, శ్రీ రామ కృష్ణ పరమహంస గురించి వాట్సాప్ మెసేజ్ ద్వారా పంపించే అరుణాచల శ్రీనివాస్ అనే సాధువు గారు తనని ఈ బిక్ష సమయంలో కలవమని చెప్పారు. అందుకని ఆయనకి ఫోన్ చేశాను కొంచెం అనారోగ్యంగా ఉండడం వలన తను రాలేకపోయాను అని చెప్పారు. ఆ తర్వాత భగవాన్ ప్రసాదం స్వీకరించి మరలా భగవాన్ మెడిటేషన్ హాల్ని ఆనుకుని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఉన్న భగవాన్ స్మృతులతో (ఫోటో గ్యాలరీ) ఉన్న రెండు చిన్న గదులు దర్శనం చేసుకున్నాను.

ఆ తర్వాత భగవాన్ నిర్యాణం పొందిన రూమును దర్శనం చేసుకున్నాను. ఏప్రిల్, 14,1950 న రాత్రి 8:47 నిమిషములకు భగవాన్ శరీరం నుంచి ఒక పెద్ద కాంతి పుంజము పైకి లేచి అరుణాచలం పర్వతం చుట్టూ ప్రదక్షిణ చేసి ఈశాన్యంలో అరుణాచలంలో కలిసిపోయింది. ఆ క్షణం కాలమే ఆగిపోయిందా అన్న దానికి సంకేతంగా ఆ రూములో గడియారం ఆగిపోయింది. ఇప్పటికీ దాన్ని అలానే ఉంచారు.8:47 టైం చూపితుంది.ఆ విషయాలన్ని మనసుకు గుర్తు రాగానే ఒక రకమైన దివ్యోన్మత్త స్థితి కలిగింది. అదేవిధంగా భగవాన్ తమ్ముడు చిన్నస్వామి మరియు రమణానంద సమాధులను దర్శనం చేసుకున్నాను. ఇక్కడ ప్రతి ఒక్కరి సమాధి పై శివలింగం ఏర్పాటు చేయబడి ఉంది.

అదేవిధంగా భగవాన్ మోక్షాన్ని ప్రసాదించిన ఒక కాకి, వల్లి అనే జింక, జాకి అనే కుక్క మరియు గో లక్ష్మి సమాధులను కూడా దర్శనం చేసుకున్నాను. భగవాన్ రమణ మహర్షి మనుషులనే కాకుండా ఏ జీవిని కూడా "వారు" అని మాత్రమే సంబోధించేవారు అది కుక్క అయినా ఉడత అయినా పిచ్చుక అయినా కోతి అయిన వారు ఆ రూపం లో వచ్చారు అనేవారు. ఆయన పైన తొడుగులకు అంటే శరీరాలకు చాలా తక్కువ విలువ ఇచ్చారు. అన్నింటిలో వెలిగే ఆత్మ మీదే తమ దృష్టిని ఎప్పుడూ ఉంచారు దానికి సంకేతం గానే మనుషులకు మాత్రమే కాకుండా ఎన్నో మూగజీవులకు కూడా ఆయన మోక్షాన్ని ప్రసాదించారు.

వీటన్నింటినీ దర్శనం తరువాత నాకు తెలిసిన భగవాన్ స్మృతులను స్మరించుకుంటూ బాహ్యంగా కళ్ళు తెరిచి నప్పటికీ నిశ్చలంగా అలౌకిక అనందములో అలా ఒక చెట్టు కింద అడ్డ గోడపై కూర్చొని ఉన్నాను. అటుగా వెళ్తున్న ఒక తెలుగు కుటుంబం వారు నన్ను చూసి (బహుశ నాకు తెలుగు రాదు అనుకుని) ఈయన ఎవరు శిలలా కూర్చుని ఉన్నారు అని ఆవిడ అంటుంటే, మరి



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఇక్కడికి వచ్చింది ఎందుకు అనుకున్నావ్? అలా ఉండడానికే అని ఆయన చెప్తున్నారు.

భగవంతుడి గురించి ఏవో కొన్ని పుస్తకాలు చదవి ఆధ్యాత్మికత ఎంతో కొంత తెలుసు అనుకుంటూ, ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాం అనుకునే నాకు రమనాశ్రమ వాతావరణం చూసి సిగ్గుగా అనిపించింది.

ఇక్కడ ఎంతో మంది సాధకులు తీవ్ర సాధన చేస్తున్నారు. టిబెట్ యోగి మిలారేప గారి జీవిత చరిత్రలో వారు సాధనలో పడే కష్టాలు విని శిష్యులు మీ సాధనలు వింటే మావి చిన్న పిల్లల ఆటలా ఉన్నాయి గురువుగారు అని చెప్తారు. రమనాశ్రమంలో వాతావరణం చూసాక నాకు ఆ విషయమే గుర్తు వచ్చింది.

ఆశ్రమం మొత్తం నిశ్శబ్దం అలుముకొని ఉంది, ప్రత్యేకంగా సాధన కోసం కాకుండా మామూలు దర్శనానికి వచ్చినా అక్కడ వాతావరణం చూసి అనుభూతి చెంది మనస్సు సహజంగా హృదయంలో అణిగి గాఢమైన శాంతి అనుభవమవుతుంది. సాధనకు మనలని ఉన్ముకం చేసే వాతావరణం ఆశ్రమంలో ఉంది.

ఇక్కడ నేను గమనించిన మరొక విషయం ఏమంటే భారతీయలు కంటే పాశ్చాత్యులు ఎక్కువగా ఉన్నారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్మిన గురువు కోసం జ్ఞానం కోసం, ఎంత దూరం నుంచి ఎంత వ్యయ ప్రయాసలుకు ఓర్చి ఇక్కడ అంత గొప్పగా సాధన చేయడం నాకు ఒకింత ఆశ్చర్యం కలిగించింది మనం కూడా దీన్ని చూసి నేర్చుకోవాల్సినది చాలా ఉంది అనిపించింది.


ఆ తర్వాత నేను లైబ్రరీ బుక్ స్టాల్ కి వెళ్ళాను . అక్కడ ఎన్నో రకాలు పుస్తకాలు ప్రపంచపు అన్ని భాషలలో లభ్యమవుతున్నాయి. తెలుగు, తమిళం , కన్నడం మలయాళం, భారతీయ భాషలె కాకుండా యూరోపియన్ జపాన్ చైనీస్ ఇంగ్లీష్ భాషల్లో భగవాన్ తత్వం ప్రచారంలోకి వచ్చింది. అంటే అది మానవాళికి ఎంత అవసరం ఉందో, అందరి హృదయాలకు ఎంత దగ్గరగా ఉందో అర్థమైంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఇప్పటికే నా దగ్గర భగవాన్ గురించి తెలుగు ఇంగ్లీషు పుస్తకాలు చాలానే ఉన్నాయి అయినా కూడా పుస్తకాల బలహీనత ఉన్న నేను ఏదో ఒక పుస్తకం కొనాలి అని మరలా లైబ్రరీ మొత్తం చూస్తూ ఉన్నా ఆ తర్వాత రమణాశ్రమం 11 గంటలకు మూసివేస్తున్నారు అని లైబ్రరీని కూడా క్లోజ్ చేస్తున్నారు. ఆశ్రమం ఉదయం 5:30 గంటల నుంచి 11 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8:30 వరకు మాత్రమే ఓపెన్ లో ఉంటుంది.

రమణాశ్రమంలో అన్ని నియమాలు చాలా చక్కగా పాటిస్తారు ప్రతి సమయానికి ప్రతి పని నియమపాలనతో జరుగుతుంది అనిపిస్తుంది. లైబ్రరీ పక్కనే ఉన్న ఆశ్రమ ఆఫీసు రూమ్ కెళ్ళి ఆశ్రమానికి నా శక్తి మేర సహాయం చేయాలి కొంత విరాళం ఇచ్చాను. దానికి ప్రతిగా వారు అని పాత మ్యాగజైన్లు మూడు మరియు భగవాన్ ప్రసాదంగా విభూది ఇచ్చారు. ఆఫీస్ రూమ్ బయట కూర్చుని ఒక పది నిమిషాలు ఆ మేగజైన్ లో నాకు తోచిన పేజీ ఓపెన్ చేసి చదవడం ప్రారంబించాను. ఆ పుస్తకంలో ఒక జెన్ గురువు గురించి చదివాను ఆయన భగవాన్లాగే తన శిష్యులు అందరికీ 40 సంవత్సరముల పాటు నీ సహజ స్థితిలో ఉండు అని తత్వ బోధ చేసేవారట.


ఈ లోపల ఆశ్రమంలో భక్తులందరినీ బయటకు పంపించేశారు నేను కూడా ఆశ్రమం గేటు వద్దకు వెళ్లి నాకెందుకో ఆశ్రమం బయటకు వెళ్లడానికి మనసు అంగీకరించలేదు. కాళ్లు కొంచెం నొప్పులుగా ఉండడం వలన తర్వాత రోజు కొండ పైన ఉన్న విరూపాక్ష మరియు స్కందాశ్రమము దర్శిద్దామని మొదట అనుకున్నాను. కానీ 11 గంటల సమయంలో ఆశ్రమం నుంచి బయటకు వెళ్లాలని నాకు అనిపించలేదు అందరినీ పిలిచి మరి బయటకు పంపిస్తున్న సెక్యూరిటీ వాళ్లు నన్ను మాత్రం ఏమనుకున్నారో ఏమో బయటకు వెళ్ళమని చెప్పలేదు. ఇదే భగవాన్ ఆజ్ఞగా కొండ పైకి వెళ్లి అక్కడ కూర్చొని ధ్యానం చేసుకుందామనుకున్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## స్కంద ఆశ్రమం, విరూపాక్ష గుహల దర్శనం

అరికాళ్ళు కొంచెం నొప్పులుగా ఉండటం వలన మొదట చెప్పులు వేసుకుందాం అని సెక్యూరిటీ వారి సలహాను అనుసరించి కొంత దూరం ఆశ్రమంలో మందిరం వెనకనుంచి చెప్పులు వేసుకుని వెళ్లాను. తర్వాత కొండ ఎక్కే గేటు దగ్గర అందరూ చెప్పులు లేకుండా వెళ్లడం చూసి చెప్పులు పక్కనే ఉన్న చెట్ల దగ్గర పెట్టేసి భగవంతుని స్మరిస్తూ అరుణాచల కొండమీదికి మెట్టు మెట్టు ఎక్కుకుంటూ 11:30 ప్రాంతంలో బయలుదేరాను. ఎండ బాగా ఎక్కువగా ఉంది ఇప్పటికే గిరిప్రదక్షిణ వలన మనసు ఉల్లాసంగా ఉన్నప్పటికీ శరీరం, కాళ్లు కొంత బడలికగా ఉన్నాయి ఈ అరుణాచలం కొండమీదికి ఎక్కడం ఎలా ఉంటుందో అన్న ఆలోచనతో అడుగులు వేస్తూ ముందుకు వెళ్లాను.

భగవంతుడు మన ఊహల్ని ఎప్పుడు తారుమారు చేస్తుంటాడు కొండ ఎక్కుతూ ఉన్న మార్గం రాళ్లతో నిర్మించబడి ఉంది అక్కడ మెట్లు కూడా ఏమీ ఉండవు. కొండరాళ్లు ఒకదానికొకటి దగ్గరగా ఒకటిన్నర మీటర్ వెడల్పున ఉంటాయి ఒక్కొక్క రాయి మీద కాలు పెట్టుకుంటూ మనం పైకెళ్తూ ఉండాలి అంత ఎండలో నేను బయలుదేరినప్పటికీ ఆ చెట్ల మధ్యలో ఎక్కడ వేడి తాకిడి లేనేలేదు. అంత దట్టంగా చెట్లు అల్లుకొని ఉన్నాయి ఆ కొండ యొక్క ప్రకృతి సౌందర్యాన్ని మాటల్లో వర్ణించలేము.


అక్కడ ఉన్న ప్రతి రాయిలోనూ, ప్రతి చెట్టులోనూ ప్రతి మొక్కలోనూ, ప్రతి ఆకులోనూ, వాటిని కదిలించే గాలిలోనూ, పక్షుల కిలకిల రావాలలోనూ, నిర్మల ఆకాశంలో ఇవన్నీ ఆ ప్రకృతి మాత దివ్య మనోహర రూపాలుగా నా హృదయానికి హత్తుకున్నాయి. అది ఒక దివ్యమైన మార్గంగా ప్రతి ఒక్కరు వెళ్లి చూడవలసిన పుణ్యస్థలం గా నాకనిపించింది.నేను కొండ ఎక్కేటప్పుడు తండ్రి ఒంటిమీద ప్రాకే తనయుడిలా అనుభూతి చెందాను. ఎందుకంటే ఇక్కడ కొండే శివయ్య కాబట్టి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఆయన జీవులన్నిటికీ తండ్రి లాంటివాడు. మధ్యలో ఒకటి రెండు ప్రదేశాలలో ఆగుతూ అక్కడ బత్తాయి జ్యూస్ మజ్జిగ అమ్ముతుంటే తాగాను.

ఆశ్రమం నుంచి ఒక కిలోమీటర్ దూరంలో కొండపై View పాయింట్ ఉంది. అక్కడ నుంచి చూస్తే అరుణాచల పట్టణం మొత్తం కనబడుతుంది అరుణాచలేశ్వరుని ఆలయం మరియు ఆ కొండ అందాలు కనుచూపుమేరలో కనపడుతున్న కట్టడాలు ఎంతో అందంగా కన్నుల విందుగా ఉన్నాయి. ఆ తర్వాత కొద్ది దూరంలోనే ఉన్న స్కందాశ్రమము వెళ్ళాను. ఇక్కడ భగవాన్ ఎన్నో సంవత్సరంల పాటు తపస్సు చేశారట. ఆశ్రమంలో భగవాన్ ఫోటో మరియు దీపం వెలిగించి ఒక చిన్న గది ఉన్నది అక్కడ భక్తులు కూర్చుని ధ్యానం చేస్తున్నారు.

నా శరీరం కొంచెం అలసిపోయి ఉండడం వలన ధ్యానం చేసే మానసిక స్థితిలో నేను లేను. పక్కనే ఉన్న పుస్తకములవైపు నా చూపు మరలింది. అందులో చదువుకోవడానికి మాత్రమే అని రాసి కొన్ని పుస్తకాలు ఉన్నవి. అందులోనూ ఇంగ్లీష్ పుస్తకాలు చదువుకొని అర్థం చేసుకుని అనుభూతి చెందే ఓపిక కూడా నాకు ఆ క్షణంలో లేదు. అందువలన తెలుగులో ఉన్న రెండు పుస్తకాలు- ఒకటి జిరాక్స్ ఇంకొకటి ప్రింటెడ్ తీసుకొని వెలుగు కోసం బయట ఉన్న రాతిబల్లపై కూర్చున్నాను.


భగవాన్ తపస్సు చేసిన ప్రదేశంలో ఆయన స్మృతులను నెమరు వేసుకుంటే హాయిగా ఉంటుందని ఆ తెలుగు పుస్తకం చదవడం మొదలు పెట్టాను. అది శ్రీ బలరామిరెడ్డి గారు వారికి భగవాన్ ప్రసాదించిన అద్భుతమైన క్షణాలని, అనుభవాలని చాలా సంక్షిప్తంగా సుమారు 100 పేజీలు లోపు పుస్తకం రాసి ఉన్న పుస్తకం. కానీ అనుభవాలు చాలా లోతైనవి, హృదయానికి హత్తుకునేవిగా ఉన్నాయి. అందులో ఆ కాలంనాటి పరిస్థితులు, వివిధ ఆశ్రమాలు, చాలామంది ప్రముఖులు వారి తత్వాలు బలరామిరెడ్డి గారితో భగవాన్ కి మధ్య జరిగిన సంభాషణలు చాలా ఆసక్తిగాను ప్రత్యక్షంగా అనుభవిస్తున్నట్లు ఉన్నాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నేను ఆ పుస్తకం చదువుతూ మధ్య మధ్య లో ఆ స్మృతులను గురించి ఊహించుకుంటూ సుమారు రెండు గంటలు సేపు గడిపాను. ఈ లోపల ఎండ తగ్గి కారు మబ్బులు అలుముకొని అక్కడక్కడ ఒక్కొక్క చినుకు పడుతూ చల్లటి గాలులతో స్వర్గాన్ని తలపించే వాతావరణానం ఆశ్రమంలో నెలకొని ఉంది. అందులో ఆశ్రమాన్ని కనిపెట్టుకొని ఉంటే గిరి అనే సన్యాసి స్వామి మీరు ఏ ప్రాంతం వారు పుస్తకాన్ని చాలా డీప్ గా చదువుతున్నారు అని తెలుగులో అడగడంతో నేను ఈ లోకంలోకి వచ్చాను. అప్పటికి పుస్తకం 80% పూర్తి అయింది.

నేను స్కంద ఆశ్రమానికి వచ్చినప్పుడు నా మనసు ఉన్న స్థితి ఇప్పుడు పూర్తిగా భిన్నంగా ఉంది. మనసు, శరీరం చాలా తేలికగ ఉన్నాయి. ఎంతో గాఢమైన శాంతిని అనుభూతి చెందాను. అప్పటికి షుమారు మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమయం అయ్యింది కానీ నాకు ఆకలి గుర్తులేదు, బహుశా భగవాన్ స్మృతుల తో కడుపునిండినదేమో! అనిపించింది.

ఆ తర్వాత స్కంద ఆశ్రమము నుంచి బయలుదేరి బాగా దిగుడుగా ఉన్న విరూపాక్ష గుహ వైపు అడుగులు వేశాను. అక్కడ నుంచి సుమారు 150 మీటర్ల దూరంలో విరూపాక్ష గుహ ఉంది. పది నిమిషాలలో అక్కడికి చేరుకుని గుహ లోపలికి వెళ్లాను. అక్కడ భగవాన్ షుమారు 17 సంవత్సరములు తపస్సు చేశారు. ఆ దివ్యమైన పుణ్యస్థలం ఎన్నో యుగాలుగా ఋషీశ్వరులు తపస్సుతో పుణీతమయ్యి ఉన్నది. సూక్ష్మ రూపంలో వారందరూ అక్కడే ఉన్నారు అన్న స్మృతి నన్ను మరింత ఆనందానికి గురిచేసింది.


ఆ గుహలో లోపల వెళ్లి ఎంతో చీకటిగా ఉన్నది. అక్కడ సుమారు 10-15 మంది శరీరాన్ని మరిచి ధ్యానంలో నిమగ్నమై ఉన్నారు. కొద్ది సేపు తదేకంగా చూస్తేగానీ అక్కడ వారున్నారని గుర్తించలేము. నేను కూడా ఒక మూల కూర్చొని ధ్యానం మొదలుపెట్టాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఋషీశ్వరుల తపస్సు వలనో మరియు అరుణాచలం కొండమీద ప్రతి అణువులోనూ శివుడి దివ్య శక్తి నిండి ఉండడం వలనో అద్భుతమైన ధ్యానంతో హృదయమంత శాంతితో నిండిపోయింది. ఈ లోకంలోకి వచ్చి సమయం చూస్తే సుమారు నాలుగు గంటలకు కావస్తుంది. అప్పుడు మరల చీకటి పడిపోతుందని తిరిగి వచ్చిన దారిలోనే కిందకి దిగి వచ్చాను. అప్పటికి సుమారు 5 గంటలకు సమయం అయింది. కిందకు వచ్చి నేరుగా లైబ్రరీకి ( బుక్ స్టోర్) కి వెళ్ళాను.

అక్కడ నాకు నచ్చిన కొన్ని పుస్తకాలు ముఖ్యంగా భగవాన్ తో వారి సేవకులు రాసిన అనుభవాలు మొదలియార్ గారివి, బలరాం రెడ్డి గారివి, కోహన్ గారివి, చాడ్విక్ గారివి పుస్తకాలు తెలుగు మరియు ఇంగ్లీషులో ఉన్న వాటిని కొన్ని తీసుకొని ఆరు గంటలకి భగవాన్ సన్నిధిలో అప్పుడే మొదలవుతున్న వేద పారాయణులో పాల్గొన్నాను. ఆ మంత్రాలు మనసుని హత్తుకునేలా ఉన్నాయి. నాకు అవి ఏమీ రానప్పటికీ వాటిని వింటుండములోనే ఆనందాన్ని అనుభవించాను. సుమారు 7 గంటల ప్రాంతంలో నాకు ఆకలి వేయడం మొద లైంది నిన్నటి రోజున 8 గంటలప్పుడు ఆశ్రమంలో ప్రసాదం పెట్టారు అది తిన్న తర్వాతనే నేను గిరిప్రదక్షిణ మొదలుపెట్టాను ఈరోజు కూడా అలానే పెడతారేమో అని ఎంక్వయిరీ చేస్తే ఖచ్చితంగా పెడతారు అని చెప్పలేము, కొన్ని సార్లు ఆశ్రమంలో భక్తులు తినగా మిగలినది మాత్రమే పెడతారు అని చెప్పారు.


అందువలన ఏమైనా తిందామని ఆశ్రమం బయటకు వచ్చాను దగ్గర్లో ఉన్న బండిమీద అప్పుడే చేస్తున్న బోండాలు తిన్నాను. ఇడ్లీలు కోసమే అడిగాను కానీ ఇంకో గంట సమయం పడుతుంది అని చెప్పారు అప్పటివరకు నేను ఆకలి తట్టుకోలేక ఏది ఉందో అది పెట్టించుకుని తిన్నాను. మామూలుగా బయట నూనె వస్తువులు తినడానికి నేను ఎక్కువగా ప్రిఫర్ చేయను ఎందుకంటే నాకు వెంటనే అనారోగ్యం అవుతుంది. అక్కడ బోండాలు తింటున్నప్పుడు 20 నిమిషాలు కుండపోతలాగా వర్షం కురిసింది. పక్కనే బస్టాండ్లో తలదాచుకున్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆ తరువాత దగ్గరలో 200 మీటర్లు ఉన్న శేషాద్రి స్వామి ఆశ్రమానికి వెళ్లాను శేషాద్రి స్వామివారి సమాధి దర్శనం చేసుకున్నాను. అక్కడ కూడా ఎనిమిదిన్నర గంటలకు మూసివేస్తారని చెప్పారు. నా చెప్పులు సామాగ్రి అంతా రమణాశ్రమంలోనే ఉన్నాయి కాబట్టి శేషాద్రి స్వామి ఆశ్రమం త్వరగా దర్శనం చేసుకొని మరలా వెళ్లి భగవాన్ పాత మెడిటేషన్ హాల్లో ధ్యానానికి కూర్చున్నాను.

ఆశ్రమం ఎనిమిదిన్నర గంటల వరకు తెరిచి ఉంటుంది ఆ తర్వాత గేట్లు వేస్తారు. నేను ఎనిమిది గంటలకి ధ్యానంలో కూర్చు ని 45 నిమిషాలు ధ్యానం చేయడానికి ప్రయత్నించాను. బహుశా అప్పుడే తినడం వలనో ఏమో కానీ ధ్యానం అంత బాగా కుదరలేదు. కేవలం ఆయన సన్నిధిని అనుభూతి చెందాను. ఆ విధంగా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సుమారు 12 గంటలు భగవాన్ సన్నిధిలో ఉండడం నాకు గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. రూమ్ కు వచ్చి భగవాన్ వెంకయ్య స్వామి వారి దివ్య లీలలు నిత్య పారాయణ చేసుకొని ఆయన కృపవలన నాకు అరుణాచల పుణ్యక్షేత్రం యొక్క దర్శనం రమణాశ్రమం సన్నిధి ఇవన్నీ ఎంత గొప్పగా అనుభవం అయ్యాయో ఆ స్మృతులన్నింటినీ నెమరు వేసుకుంటూ బలరాం రెడ్డి గారి పుస్తకంలో మిగిలిన అనుభవాలను కూడా పూర్తి చేసి చాలా ఆనందంగా నిద్రకు ఉపక్రమించాను.

**మూడవ రోజు రమణాశ్రమం:**


మూడవ రోజు ఉదయాన్నే బయలుదేరి ఇంటికి వచ్చేయాలి అనుకున్న నేను రమణాశ్రమం ని వదిలి ఆదివారం రోజు ఇంత త్వరగా తిరిగి వెళ్లడం నాకు సంతోషం అనిపించలేదు. అందుకే కనీసం 11 గంటల వరకు అయినా రమణాశ్రమంలో ఉండి మూసి వేయగానే తిరుగు ప్రయాణం మొదలవుదామని ఎనిమిది గంటలకి ఆశ్రమానికి వెళ్లాను. అప్పుడే అభిషేకం మొదలుపెట్టబోతున్నారు భగవాన్ మరియు మాతృభూతేశ్వరి దర్శనం చేసుకున్నాను తర్వాత నిన్నటి రోజు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పాత మెడిటేషన్ హాల్లో ధ్యానం చక్కగా కుదరలేదు కాబట్టి ఈరోజు ఎలాగైనా అక్కడ ధ్యానం చేయాలని 9 గంటలుకి వెళ్లి కూర్చున్నాను.

సుమారు ఒక గంట సేపు కొనసాగిన ఆ ధ్యాన ప్రక్రియలో భగవాన్ రూపం పలుమార్లు దర్శనమయ్యింది. భగవాన్ వెంకయ్య స్వామివారు, మాష్టర్ గారు, మాష్టర్ ek గారు, సుబ్బరామయ్య సర్ ఇంకా చాలామంది మహనీయులు మనో నేత్రానికి దర్శనం ఇచ్చారు. ఇక్కడ నాకు అర్థమైంది విషయం ఏమిటంటే నిన్నటి రోజున యోగి రామ్ సూరత్ కుమార్ బాబా ఆశ్రమంలో నా పేరే నేను ఈ లోకానికి ఇచ్చే మెసేజ్ అని ఎలా చెప్పారో! బహుశా భగవాన్ రూపమే, దివ్య తేజస్సుతో ఉన్న ఆ ముఖమే మనల్ని సహజాతి సహజంగా అంతర్ముకున్ని చేస్తుంది. ఆ రూపం లోనే అంతుబట్టని మహిమ ఏదో ఉన్నది అదే ఆయన ఈ లోకానికి ప్రసాదించింది అనే విషయం హృదయానికి లోతుగా అనిపించింది.


ముందు రోజు నేను అరుణాచలం వచ్చానని ఒక గురు బంధువు ఫోన్ చేసి తను ఆ వారంలోనే టోపీ అమ్మవారిని దర్శించుకున్నాడని ఆమె రోజు 11 గంటల ప్రాంతంలో యోగి రామ్ సూరత్ కుమార్ బాబా ఆశ్రమానికి వస్తున్నారని తెలియజేశారు. భగవాన్ సన్నిధిలో ధ్యానం చేస్తున్నప్పుడు అమ్మవారి దర్శనం దొరికితే బాగుంటుంది అని ఒక్కసారి మనసులో అనిపించింది కానీ ఆయన కృప ఉంటే దొరుకుతుంది అని అనుకున్నాను. అందువలన 10 గంటలకు రమణాశ్రమంలో ఇచ్చిన ప్రసాదాన్ని స్వీకరించి భగవాన్ సన్నిధికి హృదయపూర్వక నమస్కారం తెలుపుకొని రామ్ సూరత్ బాబా ఆశ్రమానికి అడుగులు వేశాను. వెళ్లడం అయితే వెళ్తున్నాను గాని టోపీ అమ్మవారి దర్శనం కచ్చితంగా దొరుకుతుంది అని అనుకోలేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## టోపీ అమ్మ దర్శనం

యోగి రామ్ సూరత్ కుమార్ బాబా ఆశ్రమానికి వెళ్ళగానే నన్ను సంభ్రాశ్చర్యాలకు గురి చేస్తూ టోపి అమ్మవారు అక్కడ ఉన్నారు. ఆమెతోనే ఉన్న ఒక స్పెయిన్ దేశస్థుడు అమ్మవారి దగ్గరికి ఎవరిని పోనివ్వడం లేదు దూరం నుంచి నమస్కరించుకోమని చెబుతున్నాడు. అమ్మవారు కనీసం నాకు 30 మీటర్ల దూరంలో ఉన్నారు నేను అక్కడ కూర్చొని తదేకంగా ఆమెను చూస్తూ అలా నిశ్చలంగా ఉండిపోయాను. అలా చూస్తున్నప్పుడు అమ్మ మీరు అంత దూరంలో కూర్చుంటే నేను అలా చూస్తూ ఉండడం నాకు కొంచెం ఇబ్బందిగా ఉంది అని మనసులో అనుకున్నాను. అమ్మకి తెలియని విషయం ఉంటే కదా బిడ్డల బాధని ఆమె తట్టుకోగలదా! అందుకని దగ్గరగా వచ్చి నాకు ఐదు మీటర్ల దూరంలో కూర్చుని త బిగ్గరగా నామస్మరణ చేస్తున్న ఇద్దరు ఆడవాళ్ళను కన్ను ఆర్పకుండా అలా చూస్తు ఉంది.

జడలు కట్టిన జుట్టు, బాగా మాసిన చొక్కా దానిపైన రైన్ కోటు, కోటు మొత్తం అమ్మవారి నోటి నుంచి నిరంతరం కారే ఎంగిలి. అమ్మవారి రూపం బయటకి చూడడానికి కష్టంగానే ఉన్నపటికీ హృదపు లోతుల్లో అవధూత స్థితిలాసృష్టి మొత్తం నిండి ఉన్న చైతన్యం తో తాదాత్మ్యం చెందిన ఆమె స్థితి నాకు అర్థమ కాదు అనిపించింది. ఆ విధంగా అమ్మ సన్నిధిలో సుమారు 30 నిమిషాలు కేవలం ఆమెని చూస్తూ నిశ్చలంగా ఉండిపోయాను.


అక్కడ నాకు పరిచయమైన ఒక తెలుగు వ్యక్తి చెప్పారు ఆయన 23 సార్లు గిరి ప్రదక్షిణ చేసుకున్నారని రెండు మూడు సార్లు అమ్మ దర్శనం కూడా చేసుకున్నారని అమ్మ దర్శనం తనకి ఎంతో మేలు చేస్తుందని ఏ పని అయినా మొదలుపెట్టాలనుకున్నప్పుడు అమ్మ దగ్గర చెప్పుకొని మొదలుపెడితే అది చాలా బాగా సక్సెస్ అవుతుందని తను నారాయణ కాలేజీలో లెక్చరర్ అని తన విద్యార్థులకి ఈ సంవత్సరం 100% మార్క్స్ వచ్చాయని అది కేవలం అమ్మ దర్శనం చేతనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అయింది అని చెప్పారు ఆమె దర్శనం కూడా మనకి గొప్ప అదృష్టమే ఎందుకంటే తనకు తెలిసిన అరుణాచలంలోనే గత ఐదు సంవత్సరములుగా నివాసం ఉంటున్న ఒక మిత్రుడికి ఇప్పటి వరికి టోపీ అమ్మవారు దర్శనం ఇవ్వలేదు అని చెప్పారు. భగవాన్ సన్నిధిలో మనసుకి అమ్మని దర్శించుకోవాలి అన్న తలంపు ఆయన కృపగా అమ్మవారి దర్శనం కలిగించారు అని నాకు చాలా ఆనందం కలిగింది.

ఆ తర్వాత అమ్మ లేచి బయటికి వెళ్లారు ఆమెతో అలా కొంత దూరం నడిచాక 12:30 సమయంలో ఆశ్రమంలో అన్న ప్రసాదం పెట్టారు. అమ్మ కూడా మాతోపాటు క్యూ లైన్ లో నిలబడి అన్న ప్రసాదం ప్లేటు తీసుకొని బయటకు వెళ్లారు. నేను కూడా ప్రసాదం తీసుకొని త్వరగా ముగించి అమ్మతోటే బయటికి వచ్చాను ఆ తర్వాత ఆమెతో కొంతమంది భక్తులు ఆమెను వెంబడించారు కనబడిన అంతవరకు అలా చూస్తూ పక్కకి వెళ్లిన తర్వాత నేను నా రూమ్ వైపు అడుగులు వేశాను.

ఈ విధంగా ఈ మూడు రోజులు నాకు దివ్యమైన అనుభవాలను భగవాన్ సన్నిధిని, అరుణాచల క్షేత్ర దివ్య సన్నిధిని, అవధూతల దర్శనాన్ని, మహనీయుల ఆశ్రమాల దర్శనాన్ని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు ప్రసాదించారు. మనకి అన్ని రూపాల్లో మన గురువే దర్శనం ఇస్తుంటారు. నా తండ్రికి అనుక్షణం కృతజ్ఞతతో వారు ఇచ్చిన ఈ అనుభూతులను మీ అందరితో పంచుకుంటున్నారు. ఈ విధంగా అనుభవాన్ని పంచుకోవడంలో మరొక ముఖ్య ఉద్దేశం బలరామిరెడ్డి గారు మొట్టమొదట భగవాన్ని 1933లో ఆయనకి 24 సంవత్సరములు వయసు ఉన్నప్పుడు దర్శించుకున్నారు.


అందరూ సేవకులు అందరి అనుభవాలేని గ్రంధస్తం చేశారు గానీ ఆయన మాత్రం 1993 వరికి అంటే షుమారు ఆయనకి 80 ఏళ్లు పైన వచ్చే వారికి తన అనుభవాల్ని ఎవరితో పంచుకోలేదు. చివరికి ఆశ్రమం వారు పట్టుపట్టడం వలన ఆయన 60  ఏళ్ల క్రితం నాటి పాత జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నారు. అప్పుడు అన్ని పూర్తిగా గుర్తు లేవని, గుర్తు ఉన్నంతవరకే, సారాన్ని మాత్రం చెప్తాను ఆయన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పుస్తకంలో రాసుకున్నారు. దానిని చూసి మనకి కలిగే దివ్యా అనుభవాలన్ని ఎప్పటికప్పుడు మనం రాసి ఉంచుకోవడం చేస్తే బాగుంటుందని అనిపించింది.

ఈ అనుభవాలన్నింటిని నేను గుర్తుంచుకోవడానికి రాసుకుంటూ మీతో పంచుకుంటున్నాను. నాకు గుర్తున్నంతవరకు, వీలున్నంతవరకు నా ఆలోచనలని అనుభవాలని అక్షరాలలో పెట్టాను. ఇది చదివిన తరువాత అర్ధవంతంగా లేకపోయినా పెద్ద మనసుతో నన్ను మన్నిస్తారని ప్రార్ధిస్తున్నాను. అంతా ఆయన ఇష్ట ప్రకారం జరుగుతుంటే నేను రాసాననుకోవడం అజ్ఞానం అనిపిస్తుంది.

**ధన్యవాదములు**

**ఓం నమో భగవతే శ్రీ రమణాయ**


**ఓం నారాయణ- ఆదినారాయణ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**